బాలుడికి మెరుగైన చికిత్స అందిస్తున్నాం

- అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్

ఎల్లారెడ్డిపేటలో బాలుడిని పరామర్శిస్తున్న అడిషనల్ కలెక్టర్ భీమ్యానాయక్

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 20: ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండాకు చెందిన రమావత్ రోహిత్‌కు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రైవేటు హాస్పిటల్‌లో మెరుగైన వైద్య చికిత్స అందుతున్నదని అదనపు కలెక్టర్ భీమ్యానాయక్ తెలిపారు. పాముకాటుకు గురై మండల కేంద్రంలో చికిత్స పొందుతున్న బాలుడిని, కుటుంబ సభ్యులను శుక్రవారం ఆయన పరామర్శించారు. మెరుగైన చికిత్స అందించేందుకు వైద్యులతో మాట్లాడినట్లు తెలిపారు. ఇక్కడ బీసీ వెల్ఫేర్ అధికారి మనోహర్‌రావు, తహసీల్దార్ రామ్‌చందర్, తదితరులున్నారు.

ఆరు గ్యారెంటీల అమలు కలేనా..?

మాట్లాడుతున్న రైతు సంఘం నాయకుడు తీపిరెడ్డి తిరుపతిరెడ్డి

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 20 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల పథకాల హామీలు కలగానే మిగిలాయని రైతు సంఘం నాయకుడు తీపి రెడ్డి తిరుపతి రెడ్డి ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ముందుపెట్టి ప్రజలను మోసం చేసి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నియమితులైన రేవంత్ రెడ్డి 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి నేటికి 270 రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు అమలు చేయలేక పోయారన్నారు. అబద్ధాలతో గద్దెనెక్కి పూట గడుపుకోవడం కాదని ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నమ్మిన రైతులను నట్టేట ముంచిందన్నారు. రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుంటే రానున్న రోజుల్లో ప్రజా భవన్ ముట్టడికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఇక్కడ గుండెటి రాజు, కొమురయ్య యాదవ్, తిమ్మాపురం రాములు, రవీందర్‌తోపాటు తదితరులున్నారు.

ఏఎంసీ చైర్మన్ల నియామకం

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 20 (నమస్తే తెలంగాణ) : సిరిసిల్ల నియోజకవర్గంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలకు నూతన పాలకవర్గాలను నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా సిరిసిల్ల పట్టణానికి చెందిన వెలుముల స్వరూపాతిరుపతిరెడ్డి, వైస్‌చైర్మన్‌గా నేరెళ్ల నర్సయ్య, బొప్పాపూర్ చైర్మన్‌గా ఎస్‌కే సబేరా బేగం, వైస్‌చైర్మన్‌గా గుండాడి రాంరెడ్డి, వీర్నపల్లి చైర్మన్‌గా లకావత్ రాములు నాయక్, వైస్ చైర్మన్ లెంకల లక్ష్మణ్, గంభీరావుపేట చైర్ పర్సన్‌గా కొమిరిశెట్టి విజయ, వైస్‌చైర్మన్‌గా పత్తూరి అంజిరెడ్డి, పోతుగల్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా తలారి రాణి, వైస్‌చైర్మన్‌గా వేముల రాంరెడ్డిని నియమించింది.

ముగిసిన ఎస్జీఎఫ్ క్రీడలు

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 20: వేములవాడ రూరల్ మండలం నూకలమర్రిలో ఎస్జీఎఫ్ క్రీడలు శుక్రవారం ముగిశాయి. ఎస్జీఎఫ్ క్రీడల్లో రాణించిన విద్యార్థులకు నాయకులు బహుమతులను అందజేశారు. ఏడు పాఠశాలల విద్యార్థులు క్రీడల్లో పాల్గొనగా, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు కాంగ్రెస్ నాయకులు సంఘస్వామి యాదవ్ బహుమతులను అందజేశారు.

సమతులాహారంపై అవగాహన కల్పించాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కలెక్టరేట్: మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కలెక్టరేట్, సెప్టెంబర్ 20 : బాలికలు, గర్భిణులు, బాలింతలు సమతులాహారం తీసుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం పోషణమాసంపై జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న ఎనీమియా నిర్ధారణ పరీక్షలపై ఆరా తీశారు. జిల్లాలో మొత్తం బాలికలు గర్భిణులు బాలింతలు కలిపి 34 వేల మంది ఉండగా ఇప్పటివరకు 17,820 మందికి పరీక్షలు చేశారని జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీరాజం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, రక్త శాతం తక్కువ ఉన్న వారికి ఐరన్, క్యాల్షియం టాబ్లెట్లు ఇప్పించాలని, ఆకు కూరలు, బెల్లం, ఖర్జూర తీసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు.

ఐడీటీఆర్‌లో సమావేశం

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 20: తంగళ్లపల్లి మండలం మండేపల్లి శివారులోని ఐడీటీఆర్‌లో శుక్రవారం జరిగిన వార్షిక సమావేశానికి కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా హాజరయ్యారు. తెలంగాణ ఇనిస్టిట్యూట్ అఫ్ డ్రై వింగ్ ఎడ్యుకేషన్ సొసైటీ వార్షిక సమావేశాన్ని సంస్థ నిర్వహించింది. ఈసందర్భంగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక లావాదేవీలు, శిక్షణ వివరాలపై చర్చించారు. 3,772 మందికి శిక్షణ ఇచ్చినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టనున్న పనులపై సమీక్షించారు. అలాగే పది తీర్మాణాలు ప్రవేశ పెట్టగా, 8 ఆమోదించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ దురై మురుగున్, సభ్యులు, సిబ్బంది తదితరులున్నారు.

ప్రశ్నించే సామర్థ్యం పెరగాలి

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 20: విద్యార్థుల్లో ప్రశ్నించే సామర్థ్యం పెరగాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఉపాధ్యాయులకు సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత, అక్కపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తొమ్మిదో తరగతి విద్యార్థులకు గణిత శాస్త్రంలోని ఓ ప్రాబ్లంను బోర్డుపై వేసి సాల్వ్ చేయాలని సూచించారు. ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. అనంతరం పాఠశాల ఆవరణ, టీచర్లు, సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. కిచెన్‌లో పొగ చూసి కట్టెల పొయ్యి వాడవద్దని వెంటనే ఎంపీడీవో చిరంజీవి, ఎంఆర్‌వో రాంచందర్‌ను గ్యాస్ సిలిండర్లు మంజూరు చేయాలని ఆదేశించారు. దీంతో ఎల్లారెడ్డిపేట పాఠశాలలోని కిచెన్‌కు గ్యాస్ సిలిండర్లను తెప్పించారు. ఇక్కడ జిల్లా విద్యాధికారి రమేశ్‌కుమార్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులున్నారు.

ఎస్ఐల బదిలీలు

సిరిసిల్ల రూరల్/గంభీరావుపేట, సెప్టెంబర్ 20: తంగళ్లపల్లి ఎస్ఐ సుధాకర్ బదిలీ అయ్యారు. సీసీఎస్ రాజన్న సిరిసిల్లకు సుధాకర్‌ను బదిలీ చేశారు. తంగళ్లపల్లి ఎస్ఐగా గంభీరావుపేటలో ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న రామ్మోహన్ రానున్నారు. ఈ మేరకు ఎస్పీ అఖిల్ మహాజన్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

మనోహర్‌రెడ్డి పరామర్శ

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 20: వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపెల్లిలోని ఇస్లాంనగర్‌కు చెందిన సయ్యద్ ఇమామ్, షేక్ ఇమామ్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు వాసాల శ్రీనివాస్, ఇస్లాంనగర్‌కు చెందిన అబ్దుల్ రహ్మాన్, హైదర్, ఖలీం, ముర్షద్, అక్బర్, రశీద్, గోరె మియా, ఖలీద్, అలీ, చాంద్, మోహమ్మద్, ఆలీ, షాదుల్లా, నజీర్‌లున్నారు.

అగ్గి తెగులు నివారణకు చర్యలు

బోయినపల్లి, సెప్టెంబర్ 20: వరి పంటలో అగ్గి తెగులు బ్యాక్టీరియా నివారణకు చర్యలు తీసుకోవాలని ఏవో ప్రణీత సూచించారు. మర్లపేట, బూర్గుపల్లి, నర్సింగాపూర్ గ్రామాల్లో ఆమె ఏఈవోల బృందంతో కలిసి శుక్రవారం పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సలహాలు సూచనలు చేశారు. అనంతరం ఇంకా ఏమైనా అనుమానాలుంటే సమచారమివ్వాలని ఆమె తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 20: తంగళ్లపల్లి మండలం మండేపల్లిలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో అవర్లీ బేస్డ్ ప్రాతిపదికన పనిచేసేందుకు ఉపాధ్యాయ నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ విఠల్ తెలిపారు. పీజీటీ మ్యాథ్స్ కోసం పీజీ, బీఎడ్ అర్హతలు కలిగిన అభ్యర్థి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. టీజీటీ సోషల్ కోసం బీఏ, బీఈడీ అర్హతలున్న వారు దరఖాస్తు చేసుకోవాలని, ఈనెల 23న సాయంత్రం 4 గంటలలోపు దరఖాస్తులు అందించాలని పేర్కొన్నారు.

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 20 : మండలంలోని రహీంఖాన్‌పేట గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో అధ్యాపక ఖాళీలపై దరఖాస్తులను స్వీకరిస్తున్నామని ప్రిన్సిపాల్ గంగాధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీటీ తెలుగు 2, పీజీటీ ఇంగ్లిష్ 1, పీజీటీ కామర్స్ 1 ఖాళీలున్నాయని ఈనెల 24లోపు దరఖాస్తు చేసుకోవాలని, 25న ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ పోస్టులకు అర్హత సంబంధిత సబ్జెక్టుల్లో పీజీ చేసి, బీఈడీ పూర్తిచేసి ఉండాలని సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గంభీరావుపేట, సెప్టెంబర్ : మండలంలోని దమ్మన్నపేట ఆదర్శ పాఠశాలలో అతిథి ఉపాధ్యాయ పోస్టులకు అర్హత గల పీజీటీ, టీజీటీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ శ్రీలత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టీజీటీ ఇంగ్లిష్, పీజీటీ కామర్స్, మ్యాథ్స్, ఫిజిక్స్, ఇంగ్లిష్, తెలుగు, ఎకనామిక్స్ సంబంధిత పోస్టులకు అర్హత గల వారు 23వ తేదీలోగా పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

బోయినపల్లి, సెప్టెంబర్ 20: అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారంతోనే చిన్నారులు, గర్భిణులు, బాలింతలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని ఐసీడీఎస్ అధికారులు తెలిపారు. శుక్రవారం మల్కాపూర్‌లో అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్‌లో భాగంగా చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఇక్కడ ప్రోగ్రాం సూపర్‌వైజర్ నిర్మల, సరిత, కార్యదర్శి మౌనిక, ఆశ కార్యకర్తలున్నారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబీ

సిరిసిల్ల టౌన్ : కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల టౌన్, సెప్టెంబర్ 20: సిరిసిల్ల మజీద్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రార్థనలు చేశారు. సాయంత్రం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన జల్సా కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎస్పీ అఖిల్ మహాజన్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ హాజరయ్యారు. వరంగల్‌కు చెందిన మక్దుం మయ్యోద్దీన్ తన ప్రసంగం ద్వారా మహమ్మద్ ప్రవక్త బోధనలను వినిపించారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, వినాయక నిమజ్జన వేడుకలకు సహకరించిన అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పండుగలను కలిసి జరుపుకోవడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, మజీద్ కమిటీ అధ్యక్షుడు సలీం, యూసుఫ్, చాంద్‌పాషా, మోసిన్, రఫిక్, సత్తార్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆడెపు రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 20: మండల కేంద్రంలో మిలాద్‌ఉన్‌నబీ కార్యక్రమాన్ని ముస్లింలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంగడి బజార్ నుంచి బస్టాండు వరకు ప్రత్యేక ప్రార్థనలు, నినాదాలు చేస్తూ ఊరేగింపు తీశారు. దర్గాకు చేరుకుని పిల్లాపాపలను చల్లంగా చూడాలని ప్రార్థనలు చేశారు. ఇక్కడ అధ్యక్షుడు జహంగీర్, ఉపాధ్యక్షుడు లాల్‌మహ్మద్, సలహాదారులు డాక్టర్ హైమద్, తదితరులున్నారు.

సాగు మెలకువలపై అవగాహన

రుద్రంగి, సెప్టెంబర్ 20 : గ్రామంలో పంటల సాగు విధానంపై అవగాహన పెంచుకోవడంతోపాటు మెలకువలను వ్యవసాయ కళాశాల విద్యార్థులు రైతులకు వివరించారు. గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా జిల్లెల్ల బాబూ జగ్జీవన్‌రాం వ్యవసాయ కళాశాల విద్యార్థులు శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో చిత్రపటాలు వేసి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రుద్రంగి పర్యటనలో గ్రామ స్థితిగతులు, పంటల సాగు సమస్యలపై తమ అనుభవాలను విద్యార్థులు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి జ్యోతి, కార్యదర్శి రాందాస్, నాయకులు తర్రె మనోహర్, ఎర్రం గంగన్నర్సయ్య, ఎర్రం రాజలింగం, ఎర్రం శ్రీనివాస్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు జాహ్నవి, దివ్య, లావణ్య, కావ్య, వైష్ణవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

గోలి శంకరయ్యకు ఘన నివాళి

వేములవాడలో కౌన్సిలర్ గోలి మహేశ్ తండ్రి చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు

వేములవాడ, సెప్టెంబర్ 20: వేములవాడ పట్టణం లో కౌన్సిలర్ గోలి మహేశ్ తండ్రి గోలి శంకరయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని ఆయన నివాసంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై నివాళులర్పించారు. పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి, కౌన్సిలర్లు మారం కుమార్, నరాల శేఖర్, నాయకులు రామతీర్థపు రాజు, కందుల క్రాంతి కుమార్, రామతీర్థపు హరీశ్, నీలం శేఖర్, వాసాల మర్రి శ్రీనివాస్, ఉమర్, రఫీక్, మైలారం రాము తదితరులున్నారు.

శివకేశవ ఆలయ చైర్మన్‌గా ముచ్చటగా ఎస్సాని దేవయ్య

ముస్తాబాద్ సెప్టెంబర్ 20 : మండల కేంద్రంలో ని శివకేశవాలయ కమిటీ చైర్మన్‌గా ఎలుసాని దేవయ్యను మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముస్తాబాద్‌లో కాకతీయ కాలంలో నిర్మించిన శివకేశవ ఆలయ కమిటీ ఎన్నికలు ప్రతి ఏడాదిలాగే ఆలయ కమిటీ చావడిలో గ్రామస్తుల సమక్షంలో శుక్రవారం నిర్వహించారు. 45 మంది డైరెక్టర్లుగా, చైర్మన్‌గా ఎలుసాని దేవయ్యను ఎన్నుకోవడంపై పలువురు వర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యక్షులుగా కొల్లూరి నరసింహులు కోశాధికారిగా ఆవుల రాదేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని గ్రామస్తులు శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపా రు. అనంతరం ఆలయ బ్రహ్మోత్సవాలను పురస్కరించి గ్రామస్తులు నిర్వహించిన పటాకులు, కొబ్బరికాయలు విక్రయాల కోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. ఇక్కడ వివిధ సంఘాల నా యకులు, యువకులు పాల్గొన్నారు.

అక్టోబరు 1న వయోవృద్ధుల దినోత్సవ పురస్కారాలు

కలెక్టరేట్, సెప్టెంబర్ 20 : జిల్లాలో వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా వృద్ధులకు పురస్కారాలు అందజేయనున్నట్లు జిల్లా సంక్షేమాధికారి పీ లక్ష్మీరాజం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వయో వృద్ధుల శ్రేయస్సు, సంక్షేమం కోసం విశిష్ట సేవలందిస్తున్న వయోవృద్ధులు, సంస్థలకు అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా పురస్కారాలను అందజేస్తున్నట్లు రాష్ట్ర వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంచాలకులు వెల్లడించారన్నారు. అర్హులు ఈనెల 25న హైదరాబాద్ మలక్‌పేటలోని నల్గొండ క్రాస్‌రోడ్డు బస్‌స్టాప్ పక్కనున్న దివ్యాంగుల సంక్షేమ భవనంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అప్లికేషన్ ఫారం, పురస్కారాల కేటగిరీల కోసం అర్హత, వివరాలకు www.wdsc.telangana.gov.in డిపార్ట్‌మెంట్ వెబ్‌సైట్‌లో చూడాలని ఆయన కోరారు.

లక్ష్యసాధనకు కృషి చేయాలి

తెలంగాణ చౌక్, సెప్టెంబర్ 20: విద్యార్థులు చిన్నప్పటి నుంచే లక్ష్యం ఏర్పాటు చేసుకొని సాధన దిశగా అడుగులు వేయాలని డీఈవో రమేశ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, మౌలిక వసతులపై ఆరా తీశారు. పాఠశాల రికార్డులు, మధ్యాహ్న భోజనం మెనూను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాక్షించారు. ఇక్కడ హెచ్ఎం పాతూరి మహేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు అజూనాయక్, సాంబయ్య, ఫాతిమలున్నారు.

స్టార్లర్లు, వైర్ల చోరీ

కోనరావుపేట, సెప్టెంబర్ 20: మండలంలోని శివంగాళపల్లిలో వ్యవసాయ మోటర్ల స్టార్లర్లు, సామగ్రిని గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. గ్రామానికి చెందిన రైతులు లింగంపల్లి శ్రీనివాస్, కొమ్ము పరశురాములు, నరేశ్, నేరెళ్ల సుధాకర్, దండ్రెకుల సత్యం, ప్రభాకర్, నారాయణ, నోముల గోపాల్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రాల వద్ద మోటర్ల ఆటోమెటిక్ స్టార్టర్లు, కరెంటు తీగలను రాత్రివేళ ఎత్తుకెళ్లారు. వేకువజామున సాగు నీరు పెట్టేందుకు వెళ్లి చూడగా, 15 మోటర్ల స్టార్టర్లు, వైర్లు, వివిధ సామగ్రి ఎత్తుకెళ్లినట్లు రైతులు తెలిపారు. దొంగలను గుర్తించి వారి నుంచి సామగ్రిని రికవరీ చేయాలని రైతులు కోరుతున్నారు.

స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు

నారాయణపూర్‌లో స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటులో పాల్గొన్న కేవీ రమణాచారి

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 20: నారాయణపూర్ గ్రామానికి చెందిన విశ్రాంత కలెక్టర్ కేవీ రమణాచారి ఆధ్వర్యంలో నారాయణపూర్ స్వచ్ఛంద సేవా సంస్థను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో విద్యాభివృద్ధికి అవసరమైన సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఇక్కడ మనోహరాచారి, పాత లింగన్న, బొల్లం వెంకటయ్య, దొంత ఆనందం, వడ్నాల నర్సయ్య, రమణ తదితరులున్నారు.

నడక దారి పరిశీలన

వేములవాడ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నడక దారిని పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ మాధవి, కమిషనర్ సంపత్ రెడ్డి

వేములవాడ, సెప్టెంబర్ 20: వేములవాడ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నడక దారిని మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కార్యాలయాల ఆవరణలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు పార్కును ఏర్పాటు చేశామని తెలిపారు. వాకర్స్ నిత్యం నడకదారి ఇబ్బందిగా ఉందని దృష్టికి తీసుకురాగా, దాదాపు రూ.50 వేలతో మొరం వేయించి నడకకు అనుకూలంగా దారిని ఏర్పాటు చేశామన్నారు. చెట్ల పొదలను తొలగించి వీధి దీపాలను కూడా ఏర్పాటు చేయిస్తున్నామని ఆమె తెలిపారు. ఇక్కడ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్, కమిషనర్ సంపత్ రెడ్డి, ఏఈ నరసింహస్వామి, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, నాయకులు అన్నారం శ్రీనివాస్ తదితరులున్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ

వేములవాడ, సెప్టెంబర్ 20: మాదకద్రవ్యాల నిర్మూలనపై వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థి విభాగం, సోషల్ జస్టిస్ ఫర్ ఓల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శేఖర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగంతో విద్యార్థులు విలువైన సమయంతో పాటు భవిష్యత్తు కూడా పాడవుతుందని హెచ్చరించారు. మాదకద్రవ్యాలు, గంజాయిలాంటివి దరిచేరకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంజయ్య, అధ్యాపకులు మహేందర్ రెడ్డి, భరత్, సంతోష్, మహేందర్, దేవయ్య, అశోక్, రవీందర్, గోపి, శ్రీనివాసరావు, లత, మంగమ్మ, స్వప్న, జ్యోతి, దీపిక, సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOTS FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

పేలిన నాటుబాంబు

- విలవిలలాడిన బర్రె

కోనరావుపేట, సెప్టెంబర్ 20: వేటగాళ్లు అమర్చిన నాటు బాంబు పేలడంతో పాడి బర్రె ముఖానికి తీవ్రగాయమై విలవిలలాడింది. కోనరావుపేట మండలంలోని ధర్మారం గ్రామ రైతు ముడికె మల్లయ్య తనకున్న పదిహేను బర్రెలను రోజు మాదిరిగా మేతకు తీసుకెళ్లాడు. ఈక్రమంలో వేంకటేశ్వర గుట్ట సమీపంలో మేత మేస్తున్న సమయంలో ఒక బర్రె వేటగాళ్లు అమర్చిన నాటుబాంబును కొరికింది. నాటు బాంబు ఒక్కసారిగా పేలడంతో బర్రె నోరు పూర్తిగా ధ్వంసమైంది. బర్రె నోటి భాగం నుంచి రక్తస్రావం కావడంతో రైతు కన్నీటి పర్వంతమయ్యాడు. దీంతో సుమారుగా రూ.80వేల విలువ గల పాడి బర్రె నష్టపోయినట్లు రైతు వాపోయాడు. కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశాడు. వేటగాళ్లను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

సీపీఎస్ రద్దు చేయాలి

చందుర్తి, సెప్టెంబర్ 20: సీపీఎస్‌ను రద్దు చేయాలని తపస్ రాష్ట్ర కార్యదర్శి వొడ్నాల జగన్ మోహన్ అన్నారు. చందుర్తి మండలంలో తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించినట్లు సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గసికంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జయకృష్ణ, బాలకిషన్, అమరేందర్ పాల్గొన్నారు.

పీఆర్సీ అమలు చేయాలి

కోనరావుపేట, సెప్టెంబర్ 20: ప్రభుత్వ ఉద్యోగులందరికీ పీఆర్సీ అమలు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండమనేని మహేందర్‌రావు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఇక్కడ టీస్ఎస